వర్షంలో మెరుపు అందంగా వుండడమే కాదు. ఎంత చిక్కటి చీకటినైనా ఛేదించి, ఎంగి నేలను వెలుగులో ముంచేస్తుంది. అయితే అది ఆ క్షణమే! మళ్ళీ చీకటి తెరలు మూసుకోక తప్పదు.

ఒక్కసారి ఒళ్ళు జలదరించినట్లయింది లతకి. పుస్తకం పక్కన పడేసి లేచి కూర్చుంది.




*అబ్బ! ఏం నవల బాబూ! దారిద్ర్యాన్ని ఎంత ఘోరంగా వర్ణించాడు. నిజంగా పేదరికం అంత భయంకరంగా ఉంటుందా!*

పుస్తకం చివర్లో చెప్పిన వాక్యాలు మనసులో మెదిలాయి.

ఆకలిముందు ప్రేమలు లేవు. అభిమానాలు లేవు. నీతి లేదు. న్యాయం లేదు.

ఆకలితో ఏడ్చే పిల్లలకి అన్నంబదులు విషంపెడ్తే ఆ నేరానికి ఎవర్ని శిక్షించాలి?

మాతృత్వాన్నికూడా మరిచిన తల్లినా, అసమర్థుడైన తండ్రినా, ఆదరించలేని సంఘాన్నా?

లత మనస్సు గజిబిజి అయింది.

నిజానికిలతకిపద్దెనిమిదేళ్ళొచ్చినా ఆకలి తెలీదు. కన్నీళ్ళు తెలీవు. కష్టాలు తెలీవు.

బిజినెస్ మాగ్నెట్ ఏకైక కూతురైన లతకి, — అప్పుడప్పుడు అమ్మ మీద కోపం వస్తే అన్నం తినకుండా అలగడం తెల్సు.

కొత్త మోడల్ కారు కొనలేదని తండ్రి మీద కోపగించుకోవడం తెల్సు.

తన కూరలో కారం ఎక్కువవేసిందని వంటమనిషిని డిస్మిస్ చేయించటం తెలుసు.

పాలరాతి మేడలో పుట్టి, పట్టుపరుపుల మీద పవళిస్తూ, కాలికి నేల తగలకుండా తిరిగే లతకి ఆ నవల వొళ్ళు జలదరింప చేసిందంటే ఆశ్చర్యం లేదు.

లత దోమ తెరలోంచి లేచి కిటికీ దగ్గిరికి వెళ్ళి నిలబడింది.

బయట వర్షం కురుస్తోంది.

మధ్య మధ్యలో కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులు.

పైనుంచి జారుతున్న వర్షం లైటు వెలుగుల్లో వెండితీగల్లా మెరుస్తున్నాయి.

గాలికి ఎగురుతున్న కిటికీ కర్టెన్లని పక్కకు లాగి మూసేసింది చలిగాలి రివ్వున ముఖంమీద కొట్టింది అక్కడనుంచోలేక మళ్ళీ దోమతెరలో దూరింది.

మోచేతి కింద నవల తగిలింది. చేతిలోకి తీసుకొని పేజీలు తిరగేసింది.

ఆ నవలలోని వ్యక్తి మొదట పెద్ద ధనవంతుడు. వ్యాపారంలో నష్టం రావడంవల్ల లక్షాధికారి భిక్షాధికారి అవుతాడు ఆ మనోవ్యధతో అతడు మంచం ఎక్కుతాడు. అందరూ చిన్న పిల్లలు. పెళ్ళికాని కూతురు డబ్బుకోసం పతిత అవుతుంది.

కొడుకు దొంగతనాలు చేస్తాడు.

ఆఖరి పిల్లవాడు జ్వరంతో మందులేక మరణిస్తాడు.

అప్పుడు ఆ తల్లి పడిన బాధ....

పుస్తకం పక్క టేబిల్పై పడేసి కళ్ళు మూసుకుంది లత. ఆ నవలలోని వ్యక్తిది. తన తండ్రి వ్యాపారమూ ఒక్కటే. ఒకవేళ అతనిలాగే తన తండ్రికి కూడా వ్యాపారంలో నష్టం వస్తే!

తమకూ తినడానికి తిండి ఉండదా!

అమ్మ ఎప్పుడూ ఏడుస్తూనే వుంటుందా?

నవలలోలా, మేము తినబోయే

అన్నాన్ని కుక్కలు తినేస్తాయా!—

ఒళ్ళంతా చెమటలు పటినట్లయింది లతకి. భయంగా దిండులో ముఖం దాచుకుంది. అమ్మ ఎప్పుడో అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి.

"లతా! కాలం యెప్పుడూ వొక్కలా వుండదు. ఈ అనంత కాల ప్రవాహంలో యెన్ని మార్పులు. యెన్ని చేర్పులు. దరిద్రుడే లక్షలకి అధిపతి కావచ్చు. కోటీశ్వరుడుకూడా కూటికి గతి లేని వాడు కావచ్చు. మనిషిని డబ్బునిబట్టి కొలవకూడదు. మానవత్వంతో వ్యవహరిస్తే లోకంలో యింత దుఃఖం వుండదు" అని.

ఆ మాటలకర్థం అప్పుడు తెలీలేదు. అమ్మ మాటలు చాదస్తం కింద కొట్టిపారేసింది.

వెంటనే ఇంకో విషయం జ్ఞాపకం వచ్చింది అవునూ. అవి గౌరి ఈఇంటికి వచ్చినపుడు కదూ అన్నది.

అవును అప్పుడే.

గౌరి లత కళ్ళముందు మెదిలింది.

గౌరికి పన్నెండేళ్ళ వయస్సుంటుంది. నల్లగా. ముఖంమీద మచ్చలతో అసహ్యంగా వుంటుంది. చిరిగి జీరాడుతున్న లంగా. జాకెట్టు. పైన జానెడు వోణీ.

ఇది మొదట గౌరి తమ యింట్లో ప్రవేశించినప్పటి అవతారం. అమ్మ గౌరిని తనకి పనిపిల్లగా పెడ్తానంది. కాని తను ససేమిరా వొప్పుకోలేదు.

అమ్మ నెమ్మదిగా తనకి గౌరికథ చెప్తూ—"పాపం! వాళ్ళు వొకప్పుడుబాగా బతికిన వాళ్ళే. ఇప్పుడిలా అయిపోయారు ఏమిటో జీవితాలు" అంటూ నిట్టూర్చింది



## కొత్త రచయిత్రులు

నా పేరు : మాడుగుల కృష్ణకుమారి మచిలీపట్టణంలో పుట్టాను.

విజయవాడ. రాజమండ్రిలలో విద్యాభ్యాసం జరిగింది. గత అయిదు సంవత్సరాలనుంచి రాస్తున్నాను. నా రచనలు వనిత, మహిళ. ప్రగతి, జయశ్రీ. చుక్కాని. "వనితాజ్యోతి, ఆనందజ్యోతిలలో ప్రచురితమయ్యాయి.

చిన్నప్పటినుంచి సాహిత్యాభిలాష యెక్కువ కావడంతో రచనలు చెయ్యడం మీద ఆసక్తి పెరిగి పలురచనలు చెయ్యడం జరిగింది. మంచి రచనలు చెయ్యడమే నా లక్ష్యం. త్వరలోనే నవలా రచయిత్రిగా కూడా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాను.

—మాడుగుల కృష్ణకుమారి

కాని తనకేమీ జాలికలగలేదు.

"ఇదా నా పనిపిల్ల! ఛీ అందరూ నవ్వుతారు" అంది తను. తన మాటలకి గౌరి కళ్ళనుండి నీళ్ళు టపటపా రాలాయి! అమ్మ ఆ కన్నీటికి కరిగిపోయింది.

"పోనీ లేవె! తిండికికూడా లేదు! మనింట్లో ఉంటే నాల్గు మెతుకులు తింటే అదీ బాగానే ఉంటుంది", అంది అమ్మ.

అమ్మ మాటలమీది గౌరవంతో అప్పటికి ఒప్పుకుంది తను. కాని గౌరిని భరించడం చాలా కష్టమైన పనని తర్వాత తెలిసింది.

ఎలిక తోకలా వుండే జడతో. సూనె కారే ముఖంతో తన ఎదురుగా వచ్చి. "అమ్మాయిగారూ గది సరనా" అనేది.

దానివేపు అసహ్యంగా చూస్తూ. "పో నువ్వేం సర్దక్కర్లా. పొద్దున్నే వెధవ



ఎల్లప్పుడూవాడండి
సుధా ట్యూబులర్ మంచాలనే
లభించుచోటు:
సుధా స్టీలు ఫర్నిచర్ సెంటర్
పల్లూరురోడ్
విజయవాడ-2.
LAVANYA VAJRALA

అందరినీ అలరించే
"జ్యోతిచిత్ర"
చదివి ఆనందించండి!

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది జబ్బు వివరాలు వ్రాయండి
GAUTAM CHIKITSALAYA
(S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

## ఆ న ం ద మా ర్గ ం

### ఆ . . . . !

ప్రవీణ్ : కళ్యాణీ! నిన్నెంతగా ఆరాధిస్తు న్నానో ఆ భగవంతుడికే తెలియదు.

కళ్యాణి : ఆ భగవంతుడికే తెలియనప్పుడు నాకెలా తెలుస్తుంది ప్రవీణ్? నేను మా రాజును ప్రేమించినదాన్లో 20 వంతులు కూడా నిన్ను ప్రేమించలేదే.



ప్రవీణ్ : రాజా ! వాడెవడు?

కళ్యాణి : వాడు కాదు అది, రాజు మా ఆల్సేషియన్ డాగ్.

★

### అక్కడా యింతే !

ఒకసారి అత్త మామల్ని చూసిపోదామని వచ్చిన అల్లుడ్ని అత్తగారు ఇలా అడిగింది.

అత్తగారు : ఏమయ్యా! అమ్మాయి కులాసా యేనా? పనులు నాలాగే అదీ చేసుకోలేదు. పనిమనిషిని పెట్టావా?"



అల్లుడు మాట్లాడకముందే మామగారు చేతిలో పులుసు వున్న గరిటెతో వచ్చి.

"ఇంకా పనిమనిషిని కూడా పెట్టనిస్తుందా? అతని ముఖం చూస్తే తెలియటంలా? ఎంతైనా నీ కూతురు గిదా సరేలే ఉప్పు సరిపోయిందో. లేదో చూడు కూర దించాలి" అన్నాడు.

అలుడు బిక్కమొహంతో నిలబడి పోయాడు.

—బి. తాయారమ్మ

## "అరటికాయలతో గారె"

### కావలసిన వస్తువులు :

1. అరటికాయలు_2
2. కొబ్బరికాయ_1
3. పచ్చిశనగపప్పు_ఒకటీస్పూను
4. పచ్చిమిర్చి_4
5. తగినంత ఉప్పు
6. జీలకర్ర
7. ఉల్లిగడ్డలు_2
8. అల్లం తగినంత
9. శనగపిండి_ ఒక కప్పు
10. బియ్యంపిండి_ అర కప్పు

### తయారుచేయు విధం :

అరటికాయలను పొట్టుతీసి కాయలుగనే కుక్కరులోగాని, విడిగాగాని వుడికించాలి. కొబ్బరిని తురుముకుని వుంచుకొని, పచ్చిమిర్చి, ఉప్పు, జీలకర్ర, ఉల్లిగడ్డలు, అల్లం అన్నింటిని కలిపి దంచి, దానిలో వుడికిన అరటికాయలు, కొబ్బరి తురుము కలిపి మెత్తగా దంచి, పప్పు, శనగపిండి, బియ్యంపిండిని మొత్తం గట్టిగా కలపి పెట్టుకొనాలి. స్టౌపై బాణలి వుంచి నూనె కాగగానే ఆ పిండిని గారెలాగాచేసి నూనెలో దోరగా వేగనిచ్చి తీసి, వేడివేడిగా తింటే కరకరలాడుతూ చాలా రుచిగా వుంటాయి.

— సాగి సీత

ముఖం దర్శనం" అంటూ విసుక్కునేది తను

కాని అవేమీ పట్టించుకునేది కాదు గౌరి

"అమ్మగారు సర్దమన్నా రమ్మా" — అంటు గదంతా శుభ్రంగా తుడిచి సర్దేది

కావాలనే పొద్దున కాలేజీకి వెళ్లేటప్పుడు తన గదిలోని వస్తువులన్నిటినీ ఇష్టం వచ్చినటు పడేసేది. సాయంత్రం వచ్చేసరి తన గదేనా అన్పించేటంతగా నీట్‌గా వుండేది.

అయినా రోజూ ఏదో వంకలుపెట్టి దానిని తిట్టందే తనకు తోచేదికాదు.

"మంచినీళ్ళల్లో ఈ నలకేమిటి అనో కార్పెట్‌మీద ఈ దుమ్మేమిటి అనో టెన్నిస్ బూట్లు యింత నల్లగా వున్నయే" అనో యేడ్పించేది.

అది మళ్ళీ ఆ పన్లన్నీ తిరిగి చేసేది.

ఇలా విసిగిస్తే అదే పని మానేసి పోతుందని తన ఆలోచన. కాని, దానికటువంటి ఉద్దేశమేదీ ఉన్నట్లు కన్పడలేదు. ఇంకా ఓర్పుతో, సహనంతో చేసేదిపన్లు. అది చూసి తనకు మరింత మండి పోతుండేది దానిమీద.

"నీ సర్వెంట్ మెయిడ్ బలే బ్యూటీగా ఉండే లతా" అనేవారు ఫ్రెండ్స్.

"ఇది ఏ సంతలో దొరికింది" అని నవ్వేవారు.

ఉక్రోషంతో వాళ్ళు వెళ్ళాక చెడా మడా తిట్టేది "మా ఫ్రెండ్సు వచ్చినపుడు వాళ్ళ ముందుకు రావద్దని ఎన్నిసార్లు చెప్పాను" అని.

అది కళ్ళనీళ్ళు తెచ్చుకుంటూ అక్కడనుంచి వెళ్ళిపోయేది.

మూడురోజులక్రితం జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది లతకు.

పొద్దున్నే కాలేజీకి వెళ్ళేటప్పుడు తన పుస్తకాలు తీసిపెట్టేది. ఆ రోజు టేబిల్ పైన పుస్తకాలు తీసి—



# మరి మీ రేమంటారు?

టిక్ టిక్ టిక్ టిక్ అంటుంది
వేగాన్ని చూపిస్తుంది. కాలాన్ని కొలుస్తుంది. ఏమిటది
గడియారం అంటారు మీరు. మరి నేనంటాను
అది గడియారం కాదని. కలలు కనే కన్నెపిల తొలి వయసని

ఆకాశంలో విహరిస్తుంది. ఆనందాన్ని చవి చూపిస్తుంది
సరిగా వుంటే భూలోకయాత్ర. లేకుంటే పరలోక యాత్ర అంటుంది; ఏమిటది
విమానం అంటారు మీరు. మరి నేనంటాను
అది విమానం కాదని - విహరించే యువకుని తొలి ప్రేమని

కూత వేస్తానంటుంది - చేర వేస్తానంటుంది
నేనున్నది మీ కోసం - నా పట్టాల బాట మీకోసం అంటుంది. ఏమిటిది.
ఖచ్చితంగా రైలు అంటారేమో మీరు; కాని నేనంటాను
అది రైలు కాదని, భగ్నప్రేమికుని తొలి ఆలోచనని.

వ్రాస్తానంటుంది మంచి చెడుల భేదం లేకుండా
వ్రాసేది నేనైనా - వ్రాయించేది నా పతియేనని. ఏమిటిది
కలము అంటారు మీరు. మరి నేనంటాను
అది కలము కాదని - పతితయైన పడుచు పిల్ల వేడి వూపిరేనని

రాతిగా వున్న- నీడలో ఉన్నాను
నాకు భయపడి ఆరాధిస్తారు- ముడుపులు కడుతుంటారు అంటాడు; ఎవరు
గుడిలోని దేవుడే అంటారు మీరు; మరి నేనంటాను
అతడు దేవుడు కాడని- ప్రేమ మృత్యువు అని.

—బి. యస్. నారాయణ

---

"అమ్మాయిగారూ! డ్రాయర్లో మీ పెన్ను లేదండి" అంది.

"నిన్న సాయంత్రం రాగానే నీకిచ్చాను గదా" అంది తను చిరాగ్గా.

"అవునమ్మా నేనీ డ్రాయర్లో పెట్టాను."

"చూడు సరిగ్గా."

అది కిందా, మీదా చూసింది.



"లేదమ్మా".

అవతల కాలేజీకి టైమవుతోంది.

"పెద్దే యేమవుతుంది పెట్టావో, దో...." అది తెల్లబోయి చూసింది.

"అవును. నువ్వే తీసుకుని వుంటావు" అలా స్తంభంలా జిడ్డోడుతున్న ముఖంతో నుంచున్న దాన్ని చూసేసరికి వెర్రికోపం వచ్చింది. కోపంగా అనేసింది తను.

"ఏయ్ యిచ్చెయ్ త్వరగా పోవాలి."

"నాకు తెలీదండి. నేను తియ్యలేదు" అంది ఏడుపు గొంతుతో.

దాని ఏడుపు చూసేసరికి మరీ చిర్రెత్తుకొచ్చింది తనకి. చక్కటి పెన్. పైగా ప్రెజంటేషన్ పెన్.

జపాన్‌లో వున్న నాన్నగారి ఫ్రెండ్ ఇంటికి వచ్చినపుడు తనకి ప్రెజంట్ చేశారు. అదంటే తనకెంతో యిష్టం

"ఏయ్ ఇస్తావా లేదా" మళ్ళీ అడిగింది గదిస్తూ. అది మరీ బిగుసుకుపోయింది. నోటమాటలేదు తను కోపం పట్టలేక పోయింది. టేబిల్ పైనున్న గ్లాసు దాని మీదికి విసిరి. పుస్తకాలు తీసుకుని కాలేజీకి వచ్చింది. రాగానే తన ఫ్రెండ్ సీత ఎదురొచ్చి—

"అతా నిన్న మీ ఇంటికి వచ్చి నోట్సు రాసుకోవటానికి నీ పెన్ను తీసుకున్నాను

---

# "దసరా" ఆచారాలు

పండు వెన్నెలతో ప్రకృతి అందాన్ని ద్విగుణీకృతం చేసే ఆశ్వయుజ మాసం ఆడవారికెంతో ప్రియమైనది. శుక్లపక్షంలో బొమ్మల కొలువు పెట్టి, బహుళ పక్షంలో అట్లతదియ నోము నోచుకొని ఆనంద నావలో తేలియాడతారు కన్నెపిల్లలు గుమ్మాలకు మామిడాకుల తోరణాలు కట్టడం. గడపలకు పసుపు. కుంకుమలు రాయడం. తమకళా నైపుణ్యాన్నంతటినీ ధారపోసి బొమ్మల కొలువులను తీర్చి దిద్దడం. పేరంటం జరపడం స్త్రీలు అనాదిగా విజయదశమి దినాల్లో ఆచారంగా పెట్టుకుంటున్నదే! నవరాత్రులలో అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకారాలు. విశేష పూజలు జరుగుతాయి. దీపాలతో దర్శనానికి వచ్చే బారులు తీరిన మహిళా జనంతో ఆలయాల ఆవరణలు దేదీప్యమానంగా. సందడిగా వుంటాయి. విజయదశమినాడు తలంట్లు పోసుకుని, క్రొత్త వుడుపులు ధరించి, పూజచేసి. పిండివంటలతో భోజనంచేసి సరదాగా గడపడం ప్రజలు అనాదిగా ఆచరిస్తున్నదే!

దుర్గాపూజలు భారత దేశమంతా వేడుకగా జరిగినా, ఈ పూజలకు బెంగాల్ ప్రసిద్ధి గాంచినది. స్కూళ్ళకు ఆఫీసులకు ప్రత్యేకంగా సెలవులిస్తారు. దసరాకు పార్వతీదేవి కైలాసంనుంచి పుట్టింటికి వస్తుందని ఒక నమ్మకం. అందుకే అత్తవారిండ్లలో వున్న "ఆడ" పిల్లలు దసరాకు పుట్టినిండ్లకు వస్తారు పందిళ్ళువేసి దీపాలతో, రంగుల కాగితాలతో అలంకరిస్తారు. మునుపు దుర్గాదేవి ప్రతిమలను యెండిన పండ్లతోను ఐస్‌తోనుకూడా తయారు చేశారు ఐస్‌తోచేసిన విగ్రహం కరిగిపోకుండా "నియాన్‌గాస్" పెట్టేవారు. కానీ. ప్రస్తుతం దుర్గాదేవి ప్రతిమలను పేపరు. మట్టి. సముద్రపు గుల్లలు మొదలైన వాటితో తయారు చేసి రంగులు వేస్తున్నారు. దుర్గామాతకు ప్రతి రోజు పూజలు. నైవేద్యాలు వైభవంగా జరుగుతాయి. వినోద కాలక్షేపాలతో బాగా ప్రొద్దుపోయేవరకుపందిళ్ళు కోలాహలంగా వుంటాయి. చివరిరోజు- అంటే తొమ్మిదోరోజున కుటుంబాన్ని తీసుకుని వెళ్ళడానికి శివుడు అత్తవారింటికి వస్తాడనే నమ్మకంతో ఆ రోజు శివునికి స్వాగతం పలుకుతూ శివపూజ చేసారు పడతులు పదహారవ రోజున దుర్గామాతకు సింధూరందిద్ది తాముకూడా దిద్దుకుంటారు దుర్గామాత విగ్రహాన్ని ఊరేగిస్తూ తీసుకుని వెళ్ళి నదిలో నిమజ్జనం చేయడంతో దుర్గాపూజలు పూర్తవుతాయి మ[illegible]ళా లోకానికి ఆనందం [illegible]ంపే పండుగలలో [illegible]సరా ప్రధానమైనది.

—పి. సుగుణ




మర్చిపోయి ఇవ్వకుండానే ఇంటికి పట్టు కెళ్ళా. ఇదిగో" అంటూ ఇచ్చింది. క్షణ కాలం గౌరిని అనుమానించినందుకు బాధ కలిగింది. పెన్ను పోనందుకు సంతోషమూ కలిగింది. ఈ సంతోషం ముందు ఆ బాధ ఎక్కువసేపు నిలవలేదు!

ఆ సాయంత్రం ఇంటికి రాగానే రోజులా గౌరి ఎదురు రాలేదు. మానేసిందా! పీడాపోయింది. అనుకుంటూ మేడ మీదికి వెళ్ళి బట్టలు మార్చుకుని డైనింగ్ టేబిల్ దగ్గరికి వచ్చింది. అమ్మ వంటా మెకు ఏం వండాలో చెప్తోంది.

తను టిఫిన్ తింటుంటే అమ్మ గౌరి విషయంచెప్తుందేమోనని ఎదురుచూసింది. అమ్మ ఎంతకీ మాట్లాడకపోయేసరికి ఉండబట్టలేక తనే "గౌరి మానేసిందా" అంది.

అమ్మ కోపంగా చూసింది తనవైపు. "నీలాటి దానిదగ్గర అసలు యెవరైనా బత గ్గలరా!" అంది.

"ఏం చేసేనే" అంది తను పెంకెగా.

"ఏం చేశావా. అమాయకురాలిని "దొంగ" అన్నావు. చేతిలోని గ్లాసు విసిరి కొట్టావు. అది తలమీద తగిలింది. నుదుటి మీద యింత లోతుకు చీరుకుపోయింది. అదీ మనిషే, చదువుకున్నావు. కాస్తజ్ఞానం వుండాలి. ఇంతకీ పెన్ను దొరికిందా?"

"ఊ-" తలొంచుకుని అంది.

"అయినా! అలా నీకంతతొందరపాటు పనికిరాదు. నిర్దోషిని దండిస్తే ఆ పాపం మనకి చుట్టు కుంటుంది తెలుసా? ఇక నుంచైనా కాస్త నెమ్మది నేర్చుకో" అమ్మ అక్కడి నుంచి లేచి వెళ్ళింది.

తను గదిలోకి వచ్చేసింది.

ఆ రోజు ఆ సంఘటన అంత బాధ పెట్టలేదు. మరుక్షణమే మర్చిపోయింది. ఈ రోజు తలచుకుంటే మనసు బాధతో మెలితిరుగుతోంది.

తనెంత అమానుషంగా ప్రవర్తించింది గౌరి పట్ల. దాన్ని ఎన్ని బాధలు పెట్టింది ఎన్ని తిట్లు తిట్టింది. అదీ తనలాటి పిల్లే కదా! ఒకవేళ మేమూ హఠాత్తుగా బీద వాళ్ళం అయితే?

తనూ దానిలాగానే ఎవరిదగ్గరో పనికి వెడుతుంది. వాళ్ళు తనని బాధలుపెడితే.... ఆ ఆలోచనే లతని కంపింపచేసింది.

అమ్మ ఎప్పుడూ చెప్తుంది- "మనం ఎదుటివాళ్ళకు ఉపకారంచేస్తే మనకూ మంచే జరుగుతుందని."

తనెన్ని హింసలు పెట్టినా తనంటే గౌరి కెంతో ఇష్టం. కొట్టినా, తిట్టినా, తన నోట్లోంచిమాట రావడం ఆలస్యం ఎంతటి పనైనా చిటికెలో చేసేది!

అంతమంచిదాన్ని రేపటినుంచీ బాగా చూడాలి. దేవుడిచ్చిన అందానికి అదేం చేస్తుంది.

తను శుభ్రంగా వుండటం నేర్పితే అదీ బాగానే వుంటుంది. అవును రేపటి నుండి దానికి శుభ్రంగా వుండటంనేర్పాలి తన బట్టలు మంచివి దాని కిస్తుంది.

ఎంతో ఆదరంతో చూస్తుంది.

ప్రేమతో చూస్తుంది.

వీలైతే చదువుకూడా చెప్పి విద్యా వంతురాల్ని చేస్తుంది.

అలా అనుకుంటే మనసెంతో హాయిగా వున్నట్లనిపించింది లతకి.

"లతా- ఇంకా నిద్రపోలేదా" అమ్మ దోమతెర పైకెత్తింది. అమ్మ ఎంతో మంచిది. రేపటినుంచి అమ్మ చెప్పినట్లు వినాలి. అనుకుంది లత.

"బయట వర్షం పడుతోందా అమ్మా?" అంది లత.

"పడుతోంది."

ఈ వర్షంలో జ్వరంతో గౌరి ఎంత బాధ పడుతోందో? చలికి కప్పుకునేందుకు దుప్పటి అయినా వుందోలేదో.

"అమ్మా! గౌరికి జ్వరం ఇంకా తగ్గ లేదా" అంది లత. అమ్మ ఆశ్చర్యంగా చూసింది.

"ఇప్పుడు దాని సంగతెందుకే".

"పాపం గౌరి మంచిదే. దాన్ని మన డాక్టరుకి చూపించకపోయావా?"

"చూపించాను. కొద్దిగా తగ్గిందిట. రేపు రావచ్చు. నువ్వు స్వెట్టరు వేసుకో లేదే. చలిగా లేదూ" అంటూ బీరువా తీసి స్వెట్టరిచ్చింది.

"పడుకో చాలా రాత్రయింది" అంటూ అమ్మ దోమతెర సవరించి వెళ్ళిపోయింది. స్వెట్టరు తొడుక్కుని పడుకుంది లత. రేపు గౌరి రాగానే ప్రేమగా ఎలా మాట్లా డాలో ఆలోచిస్తూ.

* * *

ఎవరో పిలుస్తున్నట్లయి బద్ధకంగా వొళ్ళు విరుచుకుంటూ లేచింది.

దోమతెర పైకివేసి దుప్పటి తీస్తూ "అమ్మాయిగారూ! ఏడవుతోంది లేవండి: అమ్మగారు లేపమన్నారు" గౌరి కంఠం చెవికింద ఖంగున మోగింది.

కళ్ళు తెరిచింది లత.

ఎదురుగా జిడ్డు ముఖంతో, మచ్చలతో నల్లగా గౌరి ముఖం. లతకి అసహ్యం. కోపం పెనవేశాయి.

"ఏయ్ నిన్నెవరు లేపమన్నారు. నాకు తెలీదా! లేవగానే నీ పాడు ముఖం ఎదురు గుండా ప్రత్యక్షం! ఛీ! ఛీ!" దుప్పటిని గౌరిమీదకు విసిరి చిర్రున లేచింది లత.

రాత్రి చదివిన నవల టేబిల్ క్రింద పడి వుంది.

